పద్మనాభం బుధవారం సంత బహిరంగ వేలం

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభం గ్రామపంచాయతీ వారు తెలియజేసిన వివరాల మేరకు ఏప్రిల్ రెండో తారీఖున ఉదయం 11 గంటలకు పద్మనాభ గ్రామ సచివాలయం నందు పద్మనాభం బుధవారం సంత బహిరంగ వేలం పాట జరుగును. సర్పంచ్ అధ్యక్షతన ఈ వేలంపాట వేయనున్నట్లు తెలియజేశారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు సుమారు 5000 రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చునని తెలియజేశారు. వేలంపాటలో వేలంపాట పొందిన వ్యక్తికి తప్ప మిగిలిన వారికి తిరిగి ధరావత్తు సొమ్ము ఇవ్వబడును. వేలంపాట పొందిన వ్యక్తి పాటలో మూడోవంతు ను ఆ రోజునే చెల్లించాలి. మిగిలిన సొమ్మును మూడు నెలల్లోపు చెల్లించాలి. అట్ల కానిచో పంచాయతీ వారికి వేలంపాట రద్దు చేసే హక్కు కలదు. ఒకవేళ వేలంపాటలో పంచాయతీ వారు మొత్తం మనకు వేలంపాట చేరకపోయినను రద్దు చేసే హక్కు కలదు. ఈ బహిరంగ వేలం పాటపై పంచాయతీ వారికి సర్వహక్కులు కలవు.

విశాఖలో మంత్రి నారా లోకేష్ 60వ రోజు ప్రజాదర్బార్

మంత్రి లోకేష్ ను కలిసి సమస్యలు విన్నవించిన ప్రజలు..

అర్జీల త్వరితగతిన పరిష్కారానికి మంత్రి హామీ..

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తన రెండో రోజు పర్యటనలో సోమవారం ఉదయం విశాఖ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 60వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్య ప్రజానీకం నుంచి మంత్రి నారా లోకేష్ అర్జీలు స్వీకరించారు. కూటమి ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ లో కూడా ఇతర రాష్ట్రాల మాదిరిగా రెగ్యులరైజేషన్ కాకుండా ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకాలను కేవలం డైరెక్ట్ రిక్రూట్ మెంట్(డీఎస్సీ నోటిఫికేషన్) పద్ధతిలో మాత్రమే భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగ ప్రత్యేక ఉపాధ్యాయ సమాఖ్య ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. సమైక్యాంధ్ర ఉద్యమ సమయంలో ఏపీఎస్ఆర్టీసీ నర్సీపట్నం డిపోలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ తన భర్త మరణించాడని, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు బ్రెడ్ విన్నర్ స్కీమ్ వర్తింపజేస్తామని 2013లో యూనియన్ తో జరిగిన అగ్రిమెంట అమలుచేయక పోవడంతో తమ కుటుంబం రోడ్డున పడిందని విశాఖకు చెందిన కె.రమాదేవి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెడ్ విన్నర్ స్కీమ్ ను అమలుచేసి తమకు న్యాయం జరిగేలా చూడాలని విన్నవించారు. విశాఖ పెందుర్తి నియోజకవర్గం వేపగుంట జెడ్ పీహెచ్ స్కూల్ వెనుక ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో కబ్జా చేసి భవనాలు నిర్మించారని, సదరు స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని విశాఖకు చెందిన రేపర్తి రాజు విజ్ఞప్తి చేశారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ ఫలితం లేదని వాపోయారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, రెవెన్యూ డీటీగా పనిచేసి రిటైర్డ్ అయినప్పటికీ ఏఎస్ఆర్ జిల్లా సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏలో పనిచేస్తూ వైసీపీకి అనుకూలంగా పనిచేస్తున్న టి.అప్పారావు, ఈశ్వర్ రావులను తొలగించి అర్హులను నియమించాలని పాడేరుకు చెందిన ఎన్.శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. కార్పెంటర్ పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాము విశాఖ పెందుర్తిలోని సుజాత నగర్ టీచర్స్ లేఅవుట్ లో 150 గజాల స్థలాన్ని కొనుగోలు చేశామని, అయితే సదరు స్థలాన్ని అబిత్ రాజు అనే వ్యక్తి దౌర్జన్యం చేసి ఆక్రమించారని ఆర్.లక్ష్మి మంత్రి నారా లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. అధికారులకు ఫిర్యాదుచేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కబ్జాదారుల నుంచి తమ స్థలాన్ని కాపాడాలని విన్నవించారు. ఇంజనీరింగ్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని విశాఖపట్నానికి చెందిన కె.సౌజన్య విజ్ఞప్తి చేశారు. ఆయా అర్జీలను పరిశీలించి త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

గీతం ప్రచార చిత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర-మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్, బెంగళూరు ప్రాంగణా లలో అందిస్తున్న కోర్సులు, గీతం లక్ష్యాలు, అధునాతన ప్రయోగశాలలు తదితర అంశాలతో రూపొందించిన ప్రచార చిత్రాన్ని గీతం ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు ఉగాది సందర్భంగా సోమవారం తేది. 31.03.2024న ఆవిష్కరించారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేవిధంగా ప్రత్యేక విజన్ తో గీతం ముందుకు వెళుతోందని ఆయన పేర్కొన్నారు. గీతంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఐపిఎస్, ఐఎఎస్ వంటి ఉన్నత స్థానాలకు ఎదిగిన వారి వివరాలతో పాటు, సాధారణ కుటుంధం నుంచి వచ్చి గీతం ద్వారా అమెరికా వంటి దేశాలలో స్టార్టప్ లను ఏర్పాటు చేసుకున్న వారి స్ఫూర్తి దాయకమైన వివరాలను ప్రచార చిత్రంలో చూతించడం ఎందరికో మార్గదర్శకం కాగలదన్నారు. గీతం విశేషాలను ప్రజలకు చేరువ చేయడానికి ఈచిత్రం దోహద పడగలదన్నారు. కార్యక్రమంలో గీతం అడ్మిషన్ల విభాగం అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పాఠశాలల విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన పాఠశాలలో చిత్రాన్ని ప్రదర్శించనున్నారు.

గీతం ప్రొఫెసర్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది పురస్కారం

విశాలాంధ్ర -మధురవాడ: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ ఫ్యాకల్టీ సభ్యురాలు డాక్టర్ మాల్యాద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ప్రతిష్టాత్మకమైన ఉగాది పురస్కారం అందుకున్నారు. ఈ పురస్కారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎం చంద్రబాబునాయుడు ఉగాది పండగ సందర్భంగా అమరావతిలోని పురస్కార వేడుకలో డాక్టర్ మాల్యాదకు అందజేశారు. ఈ గుర్తింపు, భారతీయ సాంస్కృతిక కళల్లో, ముఖ్యంగా కూచిపూడి నృత్యం రంగంలో డాక్టర్ మాల్యాద అత్యుత్తమ కృషి నిదర్శనం.స్వతాహ కూచిపూడి నృత్యకళా కారిణి కూడా ఐన డాక్టర్ మాల్యద శాస్త్రీయ నృత్య రీతులపై పరిశోధనలకు అన్నామలై విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ ను అందుకున్నారు, అలాగే రేవా విశ్వవిద్యాలయం నుంచి భారతీయ సంస్కృతి పై ముఖ్యంగా పురాణాలు, దేవాలయ శిలాశాసనాలు క్లాసికల్ గ్రంథాల ఆధారితంగా జరిపిన పరిశోధనలకు డాక్టరేట్ అందుకున్నారు. దాదాపు 15 కంటే ఎక్కువ ప్రచురణలను, 20 కంటే ఎక్కువ జాతీయ మరియు అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలను డాక్టర్ మాల్యద సమర్పించారు. డాక్టర్ మాల్యద రచించిన శాస్త్రీయ పరిశోధన పత్రాలు అనేక పీర్-రివ్యూ యూజీసీ-కేర్ జర్నల్స్‌లో ప్రచురించబడ్డాయి, భారతీయ శాస్త్రీయ కళపై విస్తృతమైన అధ్యయనం మరియు సాహిత్యాన్ని వీటిలో వివరించారు. డాక్టర్ మాల్యద కు ఉగాది పుర స్కారానికి గీతం అధికారులు అభినందనలు తెలిపారు.

మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం..

విశాలాంధ్ర -గోపాలపట్నం : మురళీనగర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం శ్రీ విశ్వావసునామ నూతన సంవత్సరాది ఉగాది మహోత్సవం ఘనంగా జరిగాయి. అధ్యక్షులు ననఫల భాను ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రసిద్ధ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ చే నూతన సంవత్సర 'పంచాంగ శ్రవణం' వివిధ రాశులు వారి ఫలితాలను ఉద్దేశించి ప్రసంగిస్తూ దైవానుగ్రహంతోనే రాశులన్నీ అనుకూలిస్తాయని కనుక ప్రతి ఒక్కరూ భగవంతుని శరణాగతి భావంతో ప్రార్థించాలన్నారు వివిధ రాశి ఫలాలు,రాశిల వారీగా క్లుప్తంగా తెలియపరిచారు. అందరికి కమ్మనైన షడ్రుచుల"ఉగాది" పచ్చడి ఫౌండర్ బుచ్చయ్య చేతుల మీదుగా అందజేశారు.ఉగాది సాంప్రదాయ దుస్తులు ల్లో వచ్చిన వారికి వాకర్ కు అధ్యక్షులు,కార్యదర్శి, కార్యవర్గ సభ్యులు మరియు ఆధ్యాత్మికవేత్త చేతులమీదుగా చిరు సత్కారం చేశారు. కార్యక్రమంలో వాకర్ క్లబ్ సభ్యులు పూర్వ అధ్యక్షులు సత్యనాదం, కే జి కృష్ణారావు,సునీల్ రెడ్డి, సుబ్బారావు, వాకర్ కార్యదర్శి యు అప్పలకొండ, వాకర్ సభ్యులు మానవసేవే మాధవ సేవ అసోసియేషన్ సభ్యులు ఎస్ నారాయణస్వామి, రవణ మాస్టర్, హెల్త్ వాకర్ సభ్యులు, మహిళలు సభ్యులు,వివిధ అసోసియేషన్ నుండి తదితరులు పాల్గొన్నారు.

ఓఎస్‌జి ఫౌండేషన్ చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర -ఆనందపురం: ఆనందపురం మండలం పెద్దిపాలెం జాతీయ రహదారి పక్కన ఓఎస్జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవతాపాన్ని దృష్టిలో ఉంచుకొని తమ వంతుగా ఈ కార్యక్రమం చేస్తున్నామని 2500 మంది బాటసారులకు పెద్దిపాలెం ఓ ఎస్ జి ఆర్య డిజిటల్ స్టూడియో వద్ద ఓఎస్‌జి ఫౌండేషన్ వారు చలివేంద్రాన్ని ఏర్పాటుచేసి మజ్జిగ అందించారు వేసవిలో బాటసారులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఓఎస్‌జి ఫౌండర్ శివ దళాయి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అద్దూరి సురేష్, రమేష్, ప్రేమ్‌చండ్, భవాని పాల్గొన్నారు.

సుందరపు పంచముఖేశ్వరరావు పనితీరు భేష్

ఘనంగా ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం

విశాలాంధ్ర -ఆనందపురం : మండలంలో ఆనందపురం పంచాయతీలో కో-ఆపరేటివ్ బ్యాంకులో విధులు నిర్వర్తిస్తున్న సిఈఓ, పిఎసిఎస్ సభ్యులు సుందరపు .పంచముఖేశ్వరరావు సోమవారం పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించి సంఘ సభ్యులు అందరి ఆదరభిమానాలు నిరంతరం అధికారులను మెప్పించి మండల, నియోజకవర్గ, జిల్లా, స్థాయి సొసైటీగా తీర్చిదిద్ది అనేక విధాలుగా శిక్షణ నేర్పించి గత 37 సంవత్సరాలగా గుమస్తా స్థాయి నుండి అసిస్టెంట్ సెక్రటరీగా పదోన్నతుల పొందుతూ ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో తమ ఇచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పంచముఖేశ్వరరావు దంపతులను ఆనందపురం మండలం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆర్ . శ్రీనివాసరావు, డిసిసిబి మధురవాడ బ్రాంచ్ సూపర్వైజర్ శ్రీరామ్ మూర్తి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు పాండ్రంకి అప్పారావు, చందక సూరిబాబు, శ్రీనాథ్ నారాయణరావు, మహంతి శివాజీ, బమ్మిడి సూర్య నారాయణ, కొట్టాడా రెడ్డి బాబు, సత్యమూర్తి , శినగం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ నమాజ్

విశాలాంధ్ర-పెందుర్తి : రంజాన్ పర్వదినం సందర్భంగా పెందుర్తిలో గల మస్జిద్ ఏ రజాయే ముస్తఫాలో ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ షేక్ షఫీ ఉల్లా, మజీద్ అధ్యక్షులు షేక్ రహమాన్, మహమ్మద్ హుస్సేన్ రిజ్వి, షేక్ కరీముల్లా, షేక్ ఇబ్రహీం, షేక్ మదీనా తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

7 నుండి 22వ తేదీ వరకు వార్షిక తిరు కళ్యాణ ఉత్సవాలు

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనృసింహ స్వామి వారి ఆలయంలో వైభవంగా ఉదుపురాట కార్యక్రమం జరిగింది. స్వామివారి వార్షిక తిరు కల్యాణం ఈ నెల 7 నుండి 22వ తేదీ వరకు మహోత్సవాలు జరుగనున్నాయి. 8వ తేదీన ఎదుర్కోలు, రథోత్సవం, కళ్యాణం వైభవంగా జరిపించేందుకు యుద్ధ ప్రాతిదికన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇంచార్జ్ ఈఓ కె సుబ్బారావు, ఈఈ శ్రీనివాస రాజు, స్థానాచార్యులు రాజగోపాల్, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణ రాజు, పశ్చిమ నియోకవర్గం ఎమ్మెల్యే గణబాబు, తదితరులు హాజరయ్యారు.

జనసేన కార్పొరేటర్లతో మంత్రి నాదెండ్ల మనోహర్ భేటీ

విశాలాంధ్ర బ్యూరో-విశాఖ పట్నం : జనసేన పార్టీ నగర కార్యాలయంలో జనసేన కార్పొరేటర్లతో పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం సమావేశం అయ్యారు. మేయర్,డిప్యూటీ మేయర్ల అవిశ్వాస తీర్మానం అంశం పై చర్చ జరిగింది. 11 మంది జనసేన కార్పొరేటర్లు నిర్దిష్ట ప్రమాణం పాటించాలన్నారు. పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కల్యాన్ మాటే శిరోధార్యం గా పాటించాలనీ అన్నారు. క్యాంప్ రాజకీయలాంటి సంస్కృతి జనసేన కు లేదన్నారు. త్వరలోనే అమరావతి లో అధినేత పవన్ కళ్యాణ్ తో కార్పొరేటర్లు భేటి ఏర్పాటు చేస్తామన్న నాదెండ్ల మనోహర్ తెలిపారు.

ఎప్రిల్ 2న ఆదర్శ్ లో జాబ్ మేళా

విశాలాంధ్ర-పెందుర్తి: స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో ఏప్రిల్ 2న హాని గ్రూప్ కంపెనీలో ఉద్యోగాలు కోసం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ఈ ఫ్లోరా తెలియజేశారు. ఉదయం 9:30 గంటలకు మేళా ప్రారంభమౌతుందని అర్హులైన అభ్యర్థులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. హాని గ్రూప్ కంపెనీలో బిజినెస్ డవలప్మెంట్ మేనేజర్, రిలేషన్షిప్ మేనేజర్ ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూస్ నిర్వహిస్తారని, జీతం ఏడాదికి రెండు లక్షల నుండి 3.5 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. ఈ ఉద్యోగాల కోసం 2022 నుండి 2025 వరకు డిగ్రీ పూర్తిచేసిన, డిగ్రీ చివరి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు, నిరుద్యోగులు అర్హులని చెప్పారు. జాబ్ మేళాకు బయోడేటా, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్, డిగ్రీ సర్టిఫికెట్ లేదా 5వ సెమిస్టర్ మార్క్స్ లిస్ట్ తీసుకుని స్థానిక ఆదర్శ్ కళాశాల డీజీ సెమినార్ హాల్ లో హాజరుకావాలని కళాశాల సెక్రటరీటి థియోఫిలాస్ వివరించారు. ఈ సువర్ణ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించడం లో ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఎల్లప్పుడూ ముందు వుంటుందని తెలిపారు.

పౌరాణిక రంగంలో, ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే వ్యక్తి ఉప్పాడ అప్పారావు

విశాలాంధ్ర- ఆనంద పురం: పౌరాణిక రంగంలో ఉప్పాడ అప్పారావు దిట్ట అని వక్తలు అభిప్రాయపడ్డారు. ఉగాది పర్వదినం పురస్కరించుకొని మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు పిల్లా విజయ నివాసంలో ఉషారాణి కల్చరల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావుకు ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మంచి గాత్రం, ఉత్తమమైన నటనతో పౌరాణిక రంగంలో గత కొన్ని దశాబ్దాలుగా అప్పారావు రాణించటంపై హర్షం వ్యక్తం చేశారు. ఏ పాత్ర ఇచ్చిన దానికి జీవం పోసే సత్తా ఒక్క అతని కె ఉందన్నారు. ఆహార్యంలో కూడా తనకు సాటి లేరు ఎవరు అన్నారు. అతనికి ఈ సన్మానం చేయడంతో కళామతల్లికి వందనంగా భావించాలన్నారు. ఇంకా పౌరాణిక రంగంలో ఎదిగి ఉత్తరాంధ్రకు మంచి పేరు తీసుకురావాలని అభిలషించారు. అలాగే అతనితోపాటు విశేష సేవలు అందిస్తున్న జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు ప్రసాద్ రావు పట్నాయక్, ఆర్ఎంపీల సంఘం కోశాధికారి పచ్చిపులుసు. కనకారావు లను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపాన సరిత, తాడిశెట్టి భాను, బంక సీతం నాయుడు, పాండ్రంకి గోవింద, పిల్లా సూర్య, పిల్లా సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రధానమంత్రి మన్ కీ బాత్ కార్యక్రమాన్ని టీవీలో వీక్షించారు.

ఏఎంసీ ఎన్నికల్లో కళ్యాణ రావు, జె.వి.ప్రభాకర్ ప్యానల్ ఘనవిజయం

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ (అంబేద్కర్ భవన్)కి ప్రతిష్టాత్మకంగా సోమవారం రామా టాకీస్ రోడ్డు లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన ఎన్నికల్లో బొడ్డు కళ్యాణరావు, జె. వి.ప్రభాకర్ ప్యానల్ ఘనవిజయం సాధించింది. రెండేళ్ల కాల పరిమితికి గాను ప్యానల్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో మూడు ప్యానళ్లు పోటీపడ్డాయి.సోమవారం పోలింగ్ నిర్వహించిన అనంతరం కౌంటింగ్ నిర్వహించారు.ఎలక్షన్ అధికారిగా పూర్వ కోపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ పి.రామారావు ఎలక్షన్ అధికారిగా వ్యవహరించి ప్రశాతంగా ఎన్నికలు నిర్వహించారు. 2324మంది జీవితకాలపు సభ్యులు తమ వోటుహక్కును వినియోగించుకున్నారు. జె. వి. ప్రభాకర్ ప్యానల్ కు తన సమీప ప్రత్యర్థి కొత్తపల్లి వెంకటరమణారావు ప్యానల్ పై 305 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించారు .జె. వి. ప్రభాకర్ ప్యానల్ కు 1148, కొత్తపల్లి వెంకటరమణారావు ప్యానల్ కు 843, ఎం. రవి సిద్ధార్థ ప్యానల్‌కు 333ఓట్లు పోలయ్యాయి. సొసైటీ కార్యవర్గానికి నూతన అధ్యక్షునిగా బొడ్డు కళ్యాణ రావు, ప్రధాన కార్యదర్శిగా జె.వి.ప్రభాకర్,కోశాధికారిగా గార సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా మద్ది అప్పలకొండ(చంటి), అలమండ ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా బి. గౌతమ్ బాబు, పతివాడ రాంబాబు లతోపాటు మరో 8మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండేళ్లుగా అంబేద్కర్ భవన్ లో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని అది చూసే తమకు వట్టం కట్టారని సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనేకమంది ప్రముఖులు, సీనియర్ సభ్యుల సలహాలు, సూచనలతో మరింత అభివృద్ధి దిశగా కార్యచరణ రూపొందిస్తామని ఈ సందర్భంగా వీరు తెలిపారు.

వైయస్ జగన్ భజన చేస్తున్న అధికారులు ...

లోకేష్, నాదెండ్ల మనోహర్ తో తెలుగుశక్తి అధ్యక్షుడు బివి రామ్

విశాలాంధ్ర-విశాఖ సిటీ : అధికారులు వైఎస్ జగన్ భజన చేస్తున్నారని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి. రామ్ అన్నారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సోమవారం విడి విడిగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా బి.వి.రామ్ మీడియాతో మాట్లాడుతూ అధికారులు అనుసరిస్తున్న విధానాలు కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే విధంగా ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రస్తుత స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జీవీఎంసీ మాజీ మేయర్ సబ్బం హరి నివాస గృహాలతో పాటు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన గీతం విశ్వవిద్యాలయంలో కొంత భాగాన్ని కూడా ఎటువంటి నోటీసులు జారీ చేయకుండానే అధికారులు కూల్చివేతలకు పాల్పడ్డారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ వంతులు గారి మేడ ప్రాంతంలో అక్రమ నిర్మాణం నిర్మిస్తున్నప్పటికీ వెంటనే కూల్చివేయకుండా నోటీసులు జారీ చేశారన్నారు. ఈ క్రమంలోనే అమర్నాథ్ హైకోర్టుకు వెళ్లి కూల్చివేతలను అడ్డుకున్నారని తెలిపారు. ఈ ప్రక్రియకు పరోక్షంగా అధికారుల వైఖరే కారణమని బి.వి.రామ్ ఆరోపించారు. అధికారులు ఇప్పటికీ ఎందుకు వైసీపీకి కొమ్ముకాస్తున్నారో అర్థం కావడం లేదని విచారం వ్యక్తం చేశారు. తాజాగా.. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం కాబట్టి.. శారదా పీఠానికి ముందుగా నోటీసులు జారీ చేసిందన్నారు. అయినప్పటికీ మరో మూడు వారాలు గడువు కావాలని పీఠం కోరడం అందుకు హిందూ వాదిగా ఆలయాల కూల్చివేత తమ అభిమతం కాదని, ఆక్రమిత భూమిలో ఉన్న ఆలయాలను ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని నిర్వహించాలని కోరుతున్నామన్నారు. అధికారులు అనుసరిస్తున్న వైఖరి,శారదా పీఠం అంశాన్ని నారా లోకేష్, నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. అధికారుల వైఖరిలో మార్పు రాకపోతే సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్తామని రామ్ హెచ్చరించారు. తెలుగు శక్తి యువత అభివృద్ధి సలహాదారు వి. వంశీ బాబు, పి.శ్రీనివాసరావు, వి.రితేష్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

త్వరలోనే ఓబీసీ బిల్లుకు ప్రధాని సహా క్యాబినెట్ ఆమోదం

పార్లమెంటు హాల్‌లో సమావేశం లో స్పష్టకరణ

విశాలాంధ్ర -విశాఖపట్నం: పార్లమెంటు భవనంలో క్యాబినెట్ మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ వీరేంద్ర కుమార్ ఇరువురి సమక్షంలో నిర్వహించిన సమావేశంలో ఓబీసీ బిల్లు త్వరలోనే క్యాబినెట్ ఆమోదం పొంది వెనుకబాటు తనంతో ఉండే కులాలకు ఓబీసీ హెూదా లభించనుందని ప్రకటించారు. ఈ సమావేశానికి శిష్టకరణాలు, కళింగ వైశ్యులు, సొండి, ఆరవ, తూర్పు కాపు కులాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఇతర ప్రతినిధులతో పాటు పాల్గొన్న ప్రముఖ సామాజిక విశ్లేషకులు సన్ మూర్తి మాట్లాడుతూ దేశంలో దాదాపు 220 కులాలు (అతి తక్కువ జనాభా కలిగిన) కులాలకు ఓబీసీ ఇవ్వడం ద్వారా ప్రభుత్వం వారి జీవితాలలో వెలుగు రేఖలు నింపుతుందనే విషయాన్ని గుర్తించి తక్షణం బిల్లును ఆమోదించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ మాట్లాడుతూ దేశంలో ప్రజలంతా సౌఖ్యంగా ఉండాలని, వెనుకబాటు తన0 నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలని ఉద్దేశంతో ప్రధాని ఉన్నారని, త్వరలోనే ఈ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పైన తెలిపిన ఐదు కులాలకు సంబంధించి ఉత్తరాంధ్ర జిల్లాలలో అత్యధిక శాతం మంది ఉన్న నేపథ్యంలో వారికి న్యాయం జరిగే జరిగేందుకు తగిన విధంగా స్థానిక పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విశేష కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. తమ ద్వారా ఈ కులాలకు సంబంధించిన వెనకబాటుతనాన్ని ప్రభుత్వానికి నివేదిక తయారుచేసినట్టు తెలిపారు. తాము కూడా ఈ విషయంలో క్యాబినెట్‌కు వివరిస్తూ త్వరలోనే నిర్ణయం చేయాలని నివేదించినట్టు పేర్కొన్నారు. తెలంగాణలో 27 కులాలు కూడా ఓబీసీ జాబితా కోసం ఎదురు చూస్తున్నాయని, ఈ సమస్య పరిష్కారానికి క్యాబినెట్ ఆమోదం తెలపాల్సి ఉందని చెప్పారు. ఈ సమావేశంలో వివిధ సంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

వైభవంగా చింతలగ్రహారంలో త్రిమాత ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి మండలం, చింతలఅగ్రహారంలో కొలువై ఉన్న శ్రీ దుర్గమాంబ, బండిమాంబ, మెట్టమాంబ (త్రిమాత అమ్మవార్ల) ఆలయ 16వ వార్షికోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. చింతలగ్రహారంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆహ్వానం మేరకు బిజెపి నేత, జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవార్లకు విశేష అభిషేక పూజలు చేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. సుమారు 4 వేల మంది భక్తులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సర్పంచ్ దాడి అప్పలనాయుడు, మాజీ సర్పంచులు అల్ల తాతారావు, పులమరశెట్టి వెంకటరావు, పులమరశెట్టి అప్పారావు, మద్దాల శ్రీనివాసరావు, ఆదారి సన్యాసిరావు, డి.వెంకటరావు, పిడివి. ప్రసాద్, పులమరశెట్టి లక్ష్మణ్, పెంటకోట శంకర్, శరగడం లావణ్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉక్కు కు ఉజ్వల భవిష్యత్

ఎంఎంఎస్ ఎంహెచ్‌ఓడి సైబాల్ సేన్



విశాలాంధ్ర-పెదగంట్యాడ : విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఉజ్వల భవిష్యత్ ఉందని , కర్మాగారం ప్రగతికి ఉద్యోగులు ,కాంట్రాక్ట్ కార్మికులు మరింత అంకిత భావంతో పని చేయాలని ఎంఎంఎస్ ఎంహెచ్‌ఓడి సైబాల్ సేన్ సూచింగారు. మూడు దశాబ్దాలకు పైగా విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహించి ఎంఎంఎస్ ఎంహెచ్‌ఓడి గా ఉద్యోగ విరమణ చేసిన సైబాల్ సేన్ ను ఉద్యోగులు ,కాంట్రాక్ట్ కార్మికులు సోమ వారం జ్ఞాపిక, శాలువా, బొకే లతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు ,కార్మికులు మరింత అంకిత భావంతో పని చేసే ఉక్కు ప్రగతికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు . ఉక్కు లో స్వచ్ఛంద ఉద్యోగ విరమణ డి.జి ఎం (ఆపరేషన్) సి. హెచ్ కృష్ణ ప్రసాద్ ను ఉద్యోగులు , కాంట్రాక్ట్ కార్మికులు జ్ఞాపిక , శాలువా , బొకే లతో సత్కరించారు . అనంతరం కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఉక్కు ఉత్పత్తి లో ఎం ఏం ఎస్ ఎం విభాగం కీలక మని , ఈ విభాగం కార్మికులు కష్టించి పని చేయడం వల్లే ఉక్కు కర్మాగారం లో మంచి పేరుందని అన్నారు . క్యాసెట్ ప్రిపరేషన్ కాంట్రాక్ట్ కార్మికులు కలెక్టివ్ గా కార్యక్రమం నిర్వహించగా అధికారులు సి.పి నాయుడు, శ్యామల రావు ప్రసంగించారు . ఇంకా కార్యక్రమంలో ఉద్యోగులు,కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నూకాలమ్మ తల్లి గుడికి వచ్చిన భక్తులకు అల్పాహారం



విశాలాంధ్ర-పద్మనాభం: ఉగాది పర్వదినాన శ్రీ నూకాలమ్మ తల్లి జాతరకు వచ్చిన భక్తులందరికి తమ వంతు సాయంగా భక్తిశ్రద్ధలతో పూసర్ల రమేష్, ఉసిరికాయల వెంకటేష్ వారి సహకారంతో అమ్మవారి గుడికి వచ్చిన భక్తులకు మజ్జిగ, పులిహోర పొట్లాలను అల్పాహారంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి ఇరువురి కుటుంబ సభ్యులు ఈ అల్పాహారం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నారా లోకేష్ కు టీడీపీ శ్రేణులు స్వాగత ర్యాలీ

విశాలాంధ్ర-పెదగంట్యాడ : ఈ రోజు విశాఖపట్నం నుండి పాత గాజువాక మీదుగా అనకాపల్లి వెళు న్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయ కులు , విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకి స్వాగతం పలకడానికి 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ పులి లక్ష్మిబాయి సూచనలతో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యములో 75వ వార్డు టీడీపీ శ్రేణులు 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ గా బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, దొమ్మేటి పెరుమాల్,మొల్లి అప్పల నాయుడు, పులి శ్రీరామ రెడ్డి, మొల్లి రమణ, నీలాపు అప్పల రెడ్డి మొల్లి అప్పారావు, పులి చిన పెంటయ్య రెడ్డి, టేకేటి అప్పారావు, దొమ్మేటి నాగరాజు, మొల్లి అప్పారావు,టేకేటి పెంటయ్య, యంపాడ అప్పల రెడ్డి,మొల్లి రమణ(అక్తర్),దొమ్మేటి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ట్వింకిల్ విద్యానికేతన్ నందు ఉగాది వేడుకలు

విశాలాంధ్ర-పెదగంట్యాడ : ట్వింకిల్ విద్యానికేతన్ నందు ఉగాది వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో విద్యార్థులు ఆటపాటలతో కోలాటాలతో వేడుకలు జరిపారు. టీచర్లు పాయసం తయారు చేసి పిల్లలకు పంచిపెట్టారు. ప్రిన్సిపల్ మేడం బి శాంతి మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది అంటే షడ్రుచులు మేళవింపు. అనగా ఆరు రుచులు. తీపి (మధురం), పులుపు (ఆమ్లం), ఉప్పు (లవణం), కారం (కటు), చేదు (తిక్త), వగరు (కషాయం). ఆరు రుచులు కలసిన ఉగాది పచ్చడి. తెలుగు సాంప్రదాయ ప్రకారం మనకు ఉగాది నుండి కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది అని అన్నారు. ప్రతి మనిషి జీవితంలో ఈ షడ్రుచులు వలె సంతోషం,బాధ,కోపం, భయం, పౌరుషం, కష్టం కలిగి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థినులు, టీచర్లు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను నేరస్తులుగా చూడకండి : సిటూ

విశాలాంధ్ర-కొమ్మాది: పోలీసులు,ఆర్ టీ ఓ,వేధింపులు తట్టుకుని నడుపుతున్న ఆటో రిక్షాలు.. ఆటో నడుపుకుంటూ ప్రజలకు సేవలం దిస్తూ కుటుంబాలను పోసించుకుతున్నారని విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం(సిఐటీయు) జిల్లా అధ్యక్షులు ,పీ రాజు కుమార్ తెలియ చేసారు.ఓవర్ లోడు పేరుతో ఆటోలను సీజ్ చేయడాన్ని వ్యతిరేకిస్తూ జీ వి ఎం సి జోనల్ 2 కార్యాలయం అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా రాజు కుమార్ మాట్లాడుతూ విశాఖ జిల్లాలో సుమారు 40 వేల మంది ఆటోలు నడుపుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటున్నారని తెలియ చేసారు.ఆటోల పై వ్యక్తిగతంగా బేరాలు మాట్లాడుకుని ప్రయాణం చేసే సంప్రదాయం దశాబ్దాల క్రితం మే పోయిందని అన్నారు.ఇప్పుడంతా నూటికి 99 శాతం టికెట్ సర్వీస్ మీదే ఆధారపడి ఆటో రిక్షా వృత్తి చెకుంటున్నారని అన్నారు.ఆ ఆటో కనీసం 8 మంది ప్రయానికులను అనుమతి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే సీజ్ చేసిన ఆటోలను విడుదల చేయాలని కోరారు. ఆటోలపై అధిక చలానాలు వసూళ్లు ఆపాలని కోరారు.అనంతరం నార్త్ సబ్ డివిజన్ ట్రాఫిక్ విభాగం ఏ సి పి వాసు దేవరావుకి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో గారే చిన్నారావు,ఎం రాము,కే రాము, జీ బంగార్రాజు,బి నాగేశ్వరరావు తదితరలు పాల్గొన్నారు.

టిడ్కో హౌసింగ్ లో ఉగాది వేడుకలు

విశాలాంధ్ర- పెదగంట్యాడ : పెదగంట్యాడ టిడ్కో గృహాలలో ఉగాది వేడుకలు ఆదివారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు గాజువాక నియోజక వర్గ సీపీఐ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథి గా హాజరై పూజలు చేసారు . అనంతరం ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహ లబ్ధి దారులు ఎదుర్కొంటున్న సమస్యలు, కనీస మౌలిక సౌకర్యాల కల్పన కోసం అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. అతి త్వరలో అన్ని మౌళిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు . తొలుత టిడ్కో గృహ లబ్ధి దారుల కు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో గాజువాక నియోజక వర్గ సీపీఐ నాయకులు జి. ఆనంద్ , కె. అచ్యుత రావు , పెద గంట్యాడ టిడ్ కో గృహ లబ్ధి దారుల ప్రతినిధులు పి. అప్పల రాజు, రో క్కం శ్రీనివాస రావు , ఖాన్ , ఎస్ .భాస్కర్ రావు ,పి. నాగేశ్వర్ రావు, పి. ఈశ్వర్ రావు , ర హీ మా , వర లక్ష్మి , రమణి, ప్రమీలా పాల్గొన్నారు.

18 ద్విచక్ర వాహనాలు దగ్ధం : అదుపులో మహిళ

విశాలాంధ్ర-విశాఖ క్రైమ్: జీవీఎంసీ లో విధులు నిర్వహిస్తున్న భరత్ అనే వ్యక్తి, బర్మా క్యాంపు ప్రాంతానికి చెందిన మహిళను నమ్మించి మోసం చేశాడన్న నెపంతో.. ఇటీవల భరత్ నూతన ద్విచక్ర వాహనం కొనుగోలు చేసిన నేపథ్యంలో అతనిపై కోపంతో అతను బైకుకు నిప్పంటించిన మహిళ, భరత్ బైక్ తో పాటు మిగతా 17 బైకులు దగ్ధం 19 లక్షల ఆస్తినష్టం,ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న 18 ద్విచక్ర వాహనాలు దగ్ధమవడంతోఅక్కడి నివాసితులు ఆందోళనకు గురయ్యారు, గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారా, లేకపోతే ఆకతాయిలా పనా, లేక గంజాయి బ్యాచ్ ల పనా అనే దాని పై పలు అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు గంటల వ్యవధిలోనే కేసును చేదించడంతో సిబ్బందిని సిపి శంఖబ్రత బాగ్చి అభినందించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశం లో పోలీసులు వివరిస్తూ నగరంలోని సింగ్ హోటల్ జంక్షన్, శివాలయం వీధిలోని ఓ గ్రూప్ హౌస్ సెల్లార్ లోని ఎప్పటిలానే శుక్రవారం రాత్రి వాహనాలను పార్క్ చేసి ఇళ్లకు వెళ్లిపోయారనీ. అయితే శనివారం వేకువజామున 04.20 సమయంలో గ్రూప్ హౌస్ నుంచి మంటలు, పెద్ద శబ్దం రావడంతో గాఢ నిద్రలోని ఉన్న వారంతా భయభ్రాంతులతో బయటకు పరుగులు తీసి. ద్విచక్ర వాహనాలు దగ్ధం అవడాన్ని చూసి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేయగా, వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకువచ్చారని. ఈ ఘటన పై సమాచారం అందుకున్న ఈస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి, టూటౌన్ సీఐ వీవీసీఎం ఎర్రం నాయుడు ఘటనా స్థలానికి చేరుకొని ఆరా తీయగా,పోలీసుల దర్యాప్తులోని అదే గ్రూపు హౌస్ లోని ఓ యువకుడి ప్రియురాలు (27) ఈ ఘటనకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించి ఆమెను అదుపులోకి తీసుకుని 11 రోజుల రిమాండ్కు పంపినట్లు , గతంలోని ప్రేమ వ్యవహారంలో వీరిద్దరి మధ్య చోటుచేసుకున్న తగాదాలే ఈ ఘటనకు దారి తీసిందని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ లక్ష్మణమూర్తి, సీఐ ఎర్రంనాయుడు, ఎస్ఐలు సతీష్, అప్పలనాయుడు, హెడ్ కానిస్టేబుల్ శంకర్, పీసీలు అర్జున్, ప్రేమానంద్, రమేష్ లు పాల్గొన్నారు.

6న సీతారామ కళ్యాణం

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరహ లక్ష్మీనృసింహ స్వామి వారి గంగ ధార వద్ద ఉన్న శ్రీ సీతారామ స్వామివారి ఆలయంలో సీతారామ కళ్యాణం ఈ నెల 6వ తేదీన జరుగనున్నట్లు ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు. 6వ తేదీన శ్రీరామ నవమి సందర్భముగా శ్రీ స్వామి వారి కొండపైన గంగధార వద్ద గల శ్రీ సీతారామస్వామి వారి ఆలయము నంద , రాజగోపురం ప్రక్కన గల శ్రీ కాశీవిశ్వేశ్వర స్వామి వారి దేవాలయం నందు ఉదయం గం..10.30 నిమిషము లకు శ్రీ సీతారాముల కళ్యాణము అత్యంత వైభవముగా నిర్వహించబడును. కావున భక్తులు, గ్రామస్తులు శ్రీ సీతారామ స్వామి వారి కళ్యాణం నందు పాల్గొని, తీర్థ ప్రసాదములు స్వీకరించవలసినదిగా తెలియజేయడ మైనదని ఏఈఓ ఎన్ ఆనంద్ కుమార్ తెలిపారు.

చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ గా భ్రమరాంబ

విశాలాంధ్ర -సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్యదైవం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి స్వామివారి నిజరూప దర్శనం (చందనోత్సవం) కు చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ గా డి భ్రమరాంబ ను నియమిస్తూ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు. సోమవారం ఆమె ఇంచార్జ్ ఈఓ కె సుబ్బారావు, ఇంజినీరింగ్, పరిపాలన, శానిటేషన్, ప్రసాదాలు, నిత్యాన్నప్రసాదం , ఆలయ తదితర విభాగాల ఈఈ లు, ఏ. ఈ. ఓ లు, సూపరిండెంట్ లు, ఏఈ లు అధికారులతో ఏప్రిల్ 30న జరుగనున్న చందనోత్సవం ఏర్పాట్లపై సమావేశమయ్యారు. భక్తులకు, వి.వి ఐపీ, వీఐపీ, పార్కింగ్, టిక్కెట్లు, దర్శనాలు తదితర అంశాలను ప్రస్తావించుకున్నారు.

స్వర్గీయ సుంకరి అల్వార్దాస్ ఆశయ స్ఫూర్తితో చలివేంద్రం

విశాలాంధ్ర -గోపాలపట్నం : ఆల్వార్ దాస్ విద్యాసంస్థల వ్యవస్థాప కులు, మాజీ మంత్రి స్వర్గీయ సుంకరి ఆల్వార్ దాస్ ఆశయ స్ఫూర్తితో, సమాజ సేవలో భాగంగా గోపాలపట్నం ఆల్వార్ దాస్ క్యాంపస్ ప్రాంగణం నందు వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించారు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆల్వార్ దాస్. ఈ కార్యక్రమం వేసవి కాలం మొత్తం కొనసాగుతుందని కళాశాల కోఆర్డినేటర్ జీవి ఏఎస్ భగవాన్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ చలివేంద్రంలో చల్లటి మజ్జిగ మరియు చల్లటి త్రాగు నీరు అందిస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఇంకా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ మరియు సిబ్బంది స్వచ్ఛందంగా తమ సేవలను అందించారు.

డీఆర్ హెచ్పీ దాఖలు చేసిన స్టూడ్స్ యాక్సెసరీస్ లిమిటెడ్

విశాలాంధ్ర-విశాఖపట్నం: 2023 ఆర్థిక సంవత్సరంలో ఆదాయ పరంగా భారతదేశంలో అతిపెద్ద ద్విచక్ర వాహనాల హెల్మెట్స్ ప్లేయర్ అయిన స్టడ్స్ యాక్సెసరీస్ లిమిటెడ్ క్యాలెండర్ సంవత్సరంలో వాల్యూమ్ ప్రకారం ప్రపంచంలోనే అతిపెద్ద ద్విచక్ర వాహనాల హెల్మెట్ ప్లేయర్ గా నిలిచిందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. సెబి వద్ద డీఆర్ హెచ్పీ స్టూడ్స్ యాక్సెసరీస్ లిమిటెడ్ దాఖలు చేసిందన్నారు. ప్రారంభ పబ్లిక్ సమర్పణ ద్వారా ఈక్విటీ షేర్ క్యాపిటల్ ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని కంపెనీ యోచిస్తోందన్నారు. పబ్లిక్ ఆఫర్లో 7,786,120 వరకు ఈక్విటీ షేర్ల 'ఆఫర్ ఫర్ సేల్' ఉన్నాయి, ప్రతి వాటాకు ముఖ విలువ రూ .5. 'స్టడ్స్' ఎస్ఎంకె బ్రాండ్ల మరియు ఇతర ఉపకరణాల క్రింద రెండు చక్రాల హెల్మెట్లను స్టూడ్స్ యాక్సెసరీస్ డిజైన్, తయారీ, మార్కెట్ మరియు విక్రయించడం (రెండు-వీలర్ సామాను, చేతి తొడుగులు, హెల్మెట్ లాకింగ్ పరికరం, రెయిన్ సూట్లు, రైడింగ్ జాకెట్, కంటి దుస్తులు వంటివి). సంస్థ యొక్క ఉత్పత్తులు అన్నారు.

స్మార్ట్ ఏపీ ఫౌండేషన్ కి పరమేసు బయోటెక్ ల రూ. 50 లక్షలు విరాళం

విశాలాంధ్ర-విశాఖపట్నం: భారత దేశంలో మొక్కజొన్న ఆధారిత ప్రత్యేక ఉత్పత్తుల యొక్క అతిపెద్ద తయారీ దారులలో ఒకరైన పరమేసు బయోటెక్ లిమిటెడ్ స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ ఫౌండేషన్కు రూ. 50 లక్షలు వరాలను ప్రకటించింది. ఈ విరాళాన్ని సంస్థ యొక్క మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద స్వరూప్ అదావాని ఉండవల్లి లోని మానవ వనరుల అభివృద్ధి విభాగం మంత్రి నారా లోకేష్ ను కలిసి అందజేశారు. విద్యాభ్యాసం మెరుగుపరచడానికి సంస్థ యొక్క అంకితభావాన్ని ఈ సందర్భంగా ఆయన నొక్కిచెప్పారు. ఈ దాతృత్వ పారామేసు బయోటెక్ లిమిటెడ్ యొక్క ప్రధాన వ్యాపార కార్యకలాపాలకు మించి సామాజిక అభివృద్ధికి తోడ్పడటం అనే దృష్టిని నొక్కి చెబుతుందన్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్లో విద్యా అవకాశాలు, మౌలిక సదుపాయాలను పెంచడంతో పాటు, 14 రాష్ట్రాలు 4 యూనియన్ భూభాగాలలో, ఇతర దేశాలకు ఎగుమతులతో, పారామేసు బయోటెక్ లిమిటెడ్ గుర్తింపు పొందిన రెండు స్టార్ ఎగుమతి గృహంగా స్థిరపడిందని చెప్పారు. రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లిలో కంపెనీ ఉత్పత్తి సౌకర్యం ఉందని తెలిపారు.

సాయి రెడ్డి చెరువు ను పునరుద్ధరించనున్న అమెజాన్

విశాలాంధ్ర-విశాఖపట్నం: హైదరాబాద్ సమీపంలో ఉన్న సాయి రెడ్డి చెరువు ను వద్ద అమెజాన్ ఇండియా ఆధ్వర్యంలో పునరుద్ధరణ చేసేందుకు ప్రాజెక్ట్ రూపొందించారు. ఈ సందర్భంగా అమెజాన్ ఇండియా ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అభినవ్ సింగ్ మాట్లాడుతూ స్థానిక పర్యావరణ సంస్థ సే ట్రీస్తో కలిసి చెరువును పునరుద్ధరించేందుకు పనిచేస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం కమ్యూనిటీ, పౌర వినియోగం కోసం దాదాపు 300 మిలియన్ లీటర్ల నీటిని నింపాలని అమెజాన్ యోచిస్తోందని, ఇది స్థానిక సమాజానికి ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ప్రాజెక్టు పూర్తయిన తర్వాత చెరువు నీటి పరిమాణాన్ని మూడు రెట్లు పెరుగుతుందని భావిస్తున్నామన్నారు. ఒకసారి పూర్తయిన తర్వాత, ఈ ప్రాజెక్ట్ 2027 నాటికి భారతదేశంలోని సమాజాలకు ఉపయోగించే దానికంటే ఎక్కువ నీటిని తిరిగి ఇచ్చే ప్రణాళిక వైపు అమెజాన్ పురోగతి సాధించడంలో సహాయపడుతుందన్నారు.

గంధవరం పిఏసిఎస్ లో మొండి బకాయిల జప్తుకు కో- ఆపరేటివ్ కోర్టు ఉత్తర్వులు

సీఈఓ ఏ వెంకట్రావు

విశాలాంధ్ర-పద్మనాభం: కోపరేటివ్ వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా పద్మనాభం మండలంలో గంధవరం పిఎసిఎస్ సుమారు 10 కోట్ల రుణాలు మంజూరు చేసి ప్రథమ స్థానంలో ఉన్నట్టు విశాఖపట్నం జిల్లా కోపరేటివ్ వ్యవసాయ పరపతి సంఘాల అధికారిక పర్సనల్ ఇంచార్జ్ జీ వి ఆదినారాయణ తెలిపారు. గంధవరం పిఎసిఎస్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అడిగర్ల వెంకటరావు ఆధ్వర్యంలో ఆదివారం సొసైటీ సభ్యులకు నిర్వహించిన మహాజన సభ సర్వసభ్య సమావేశంలో ప్రసంగించారు. గతంలో కో- ఆపరేటివ్ కిసాన్ క్రెడిట్ కార్డ్ సభ్యులకు రెండు కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేయగా, 2024 -2025 సంవత్సరంలో మూడు కోట్ల వ్యవసాయ రుణాలు మంజూరు చేసి ప్రథమ స్థానంలో గంధవరం సొసైటీ ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే గతంలో కోటి రూపాయల వ్యవసాయేతర రుణాలు మంజూరు చేయగా 2024-2025 సంవత్సరంలో మూడు కోట్ల 75 లక్షల రూపాయల వ్యవసాయేతర రుణాలు మంజూరు చేసినట్టు ఆయన చెప్పారు. ఇదిలా ఉండగా ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన గంధవరం పీఏసీఎస్, సీఈఓ అడిగర్ల వెంకటరావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న కోటి రుణాల మొండి బకాయిల జప్తునకు కో- ఆపరేటివ్ సొసైటీల బ్యాంకుల కోర్టు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. 40 లక్షల రూపాయల మొండి బకాయిలకు సంబంధించి 120 మంది సభ్యులకు చట్టవరంగా 71 నోటీసులు జారీ చేయగా, ఇప్పటికే కొంతమంది మొండి బకాయి దారుల నుంచి రుణాలు వసూలు చేసినట్టు సీఈవో తెలిపారు. మిగిలిన మొండి బకాయి దారులు ఏప్రిల్ నెలాఖరులోగా బకాయిలు చెల్లించకపోతే కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా అధికారులు జప్తుకు చర్యలు తీసుకుంటారని గంధవరం పిఎసిఎస్, సీఈవో వెంకట్రావు తెలిపారు. భూములు లేకుండా గంధవరం టీఎసిఎస్ లో 330 రూపాయలతో సభ్యత్వం పొందిన వ్యక్తుల సభ్యత్వాన్ని రద్దు చేయాలని మహాజన సభలో పాల్గొన్న సభ్యులు అధికారులను కోరారు. అలాగే గంధవరం పిఎసిఎస్ నందు, బాందేవపురం పిఏసిఎస్ నందు ఒకే రైతు రెండు చోట్ల ఉన్న సభ్యత్వాలను రద్దుచేసి, ఒక్కచోటే ఉంచాలని సభ్యుల కోరారు. సొసైటీ ప్రాంగణానికి ప్రహరీ గోడ నిర్మించాలని, సొసైటీ పరిధి గ్రామాలలో ఏటీఎం ను ఏర్పాటు చేయాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో జిల్లా కోపరేటివ్ సొసైటీల సీనియర్ ఇన్స్పెక్టర్, వి సతీష్ రాజు, గంధవరం పీఏసీఎస్ మాజీ ఉపాధ్యక్షులు పల్లి గణేష్, పద్మనాభం మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకట్రావు, గంధవరం పంచాయతీ టీడీపీ సీనియర్ నాయకులు పిల్లా వెంకటరమణ, అనంతవరం పంచాయితీ బిజెపి నాయకులు చప్ప కృష్ణ, సొసైటీ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

ఒడిశా విద్యార్థులకు కూడా హాస్టళ్ళలో వసతి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: ప్రభుత్వం సమగ్ర విద్యాభివృద్ధికి కట్టుబడి ఉందని జిల్లా వెనుకబడిన మైనార్టీ తరగతుల సంక్షేమ అధికారిణి అనురాధ అన్నారు. సోమవారం ఆమె స్థాని బాలురు వసతి గృహాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పరిసర ఒడిశా గ్రామాల విద్యార్థులకూ హాస్టళ్ళలో వసతిని కల్పించడం జరుగుతుందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలతో పాటుమెనూ ప్రకారం భోజనాలు అందిస్తున్నారా? లేదా, రాత్రిపూట వార్డెన్ హాస్టల్ లోనే ఉంటు న్నారా లేదా అనే తదితర విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా హాస్టల్లో విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇచ్ఛాపురం బీసీ హాస్టల్లో 120 సీట్లుకు గాను ప్రసుతం 35 మంది విద్యార్థులు ఉండగా మిగిలిన 65 సీట్లు బర్తీ చేయటానికి వార్డెన్ రవికుమార్ను ఆదేశించామని తెలిపారు.

హిజ్రాల ఆందోళన

విశాలాంధ్ర -ఇచ్ఛాపురం: హిజ్రాలకు రక్షణ కరువవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణ ప్రధాన కూడలిలో హిజ్రాలు ఆందోళన వ్యక్తం చేసారు. లక్ష్మీ ఆధ్వర్యంలో హిజ్రాలు యర్రంనాయుడు విగ్రహం వద్దకు చేరుకుని ఇటీవల అనకాపల్లికి చెందిన ట్రాన్స్జెండర్ దీపు హత్యను తీవ్రంగా నిరశిస్తూ, నిందితుడు దుర్గాప్రసాద్ను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేసారు. కార్యక్రమంలో మీనాక్షి, సోనియా, సొనాలి, మల్లేశ్వరి, సుంజన తదితరులు పాల్గొన్నారు.